# ట్రైబల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

మునగాల, ఆగస్టు 23 : మండలంలోని ఆకుపాముల శివారులో గల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందేందుకు ఈ నెల 26 నుంచి స్పాట్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31 వరకు ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో 40 శాతం మార్కులు సాధించిన వారికి మాత్రమే అవకాశం ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులు ఎస్సెస్సీ, ఇంటర్ మెమోలతోపాటు స్టడీ అండ్ కండక్ట్, ఇన్‌కమ్, కులం , టీసీ, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో హాజరు కావాలని కోరారు.

# పత్రికా ప్రకటన (ప్రచురణ నిమిత్తం)

తేదీ.25.08.2021

ఉమ్మడి నల్లగొండ జిల్లా లో 2021-22 విద్యా సంవత్సరానికి తెలంగాణా గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలల్లో(దేవరకొండ, సూర్యపేట@కోదాడ ) ప్రధమ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశము కొరకు 31.08.2021లోగ నిర్ణీత్త ఫారము పూర్తి చేసి గిరిజన సంక్షేమ ప్రాంతీయ సమన్వయాధికారి కార్యలయం, నల్గొండ/ TTWRDC(W),DEVARAKONDA/TTWRDC(W),SURYAPETA@కొదాడలో సమర్పించవలయును. విద్యార్థినీలు 2020-21 విద్యా సంవత్సరములో ఇంటర్మీడియట్ పాస్ అయి ఉండవలయును.

స్పాట్ కౌన్సిలింగ్ **తేదీ: 02.09.2021** ఉదయం **10.00** గంటలకు గిరిజన సంక్షేమ ప్రాంతీయ సమన్వయాధికారి కార్యలయం, నీలగిరి జిల్లా మహిళా సమైక్య బిల్డింగ్, మహిళా ప్రాంగణము రోడ్డు, నల్గొండ నందు నిర్వించబడును.ఇతర వివరములకు ఈ Phone No:7702790377/9959054844 ను సంప్రదించగలరు.

K. Lakshmaiah 25/8/21

ప్రాంతీయ సమన్వయాధికారి,

నల్లగొండ రీజియన్.

(K. LAKSHMAIAH)

**Regional Co-ordinator**

**TTWREIS, GURUKULAM,**

**Nalgonda Region**